# నేరపరిశోధన

"గుడ్‌మార్నింగ్ డాక్టర్ వాట్సన్!" అన్నాడు షెర్లాక్ హోమ్స్ తలుపు తోసుకుని నిదానంగా గదిలోకి ప్రవేశిస్తూ.

"గుడ్‌మార్నింగ్ హోమ్స్" అన్నాడు వాట్సన్

హోమ్స్ కుర్చీలో కూచుని గది నాలుగు మూలలూ ఓసారి పరికించాడు. గది చాలా పరిశుభ్రంగా వుంది. ఓ మూల పుస్తకాల బీరువా, మరో మూల బట్టల స్టాండూ వున్నయ్. మధ్యగా చిన్న టేబిలూ, టేబిలు చుట్టూ కుర్చీలూ వున్నై. టేబిలుమీద వస్తువులు కూడా పొందికగా వున్నయ్. షెర్లాక్ హోమ్స్ సిగరెట్టు తీసి ముట్టించి, 'గుప్'మని పొగవదిలి, "మనవాడు ఇంకా రాలేదా?" అన్నాడు

"ఇంకా లేదు" అంటూ వాట్సన్ తన చేతిలోని సిగరెట్ పీకను ఆష్‌ట్రేలోకి నెట్టాడు.

"ఈ రోజు నువ్వు వీధిలోకి పోలేదు కదూ వాట్సన్?" అని ప్రశ్న వేశాడు హోమ్స్

"లేదు ఎట్లా చెప్పావు?"

హోమ్స్ చాలా తేలికగా నవ్వి, "అదిగో నీ జోడు నీటుగా పాలిష్ చేయబడి నిన్నట్నుంచీ ఆ మూల అట్లాగే వుంది. నువ్వు బయటకు పోయివుంటే ధూళి కొట్టుకుని వుండేదేగా!" అన్నాడు

వాట్సన్ ఒకసారి ఎగిరాడు - కరెక్టు... ఈ రోజు నువు నిజంగా హోమ్స్ అనిపించుకున్నావ్—"

హోమ్స్ ఈమాట వినిపించుకోలేదు. అతను దీర్ఘాలోచనలో వున్నాడు. ఉంగరాల జుట్టు నుదుటిమీద పడుతున్నది. కళ్లు రెండూ ఎటో చూస్తున్నవి. నించున్నాడు. మనిషి అయిదడుగుల రెండంగుళాలుంటాడు. పాంటు, పైన అమెరికన్ షర్టు వేసుకున్నాడు షర్టు మాసివుంది మామూలు స్లిప్పర్ వేసుకున్నాడు రెండు చేతులూ పాంటు జేబులోకి తోసి తలవంచి, గదంతా పచారు చేస్తూ ఆలోచిస్తున్నాడు.

"ఏమిటయ్యా అట్లా ఆలోచిస్తున్నావ్?" అన్నాడు వాట్సన్.

"మనవాడింకా రాలేదు కదా - కారణం ఏమిటని ఆలోచిస్తున్నాను"

వెంటనే తలుపు చప్పుడయింది ఆ 'మనవాడు' ప్రవేశించాడు.

"కమాన్ మిష్టర్ మాజన్! నీకోసమే చూస్తున్నాం" అన్నాడు వాట్సన్

పెరీమాజన్ సేజిమీదికి పాత్ర ప్రవేశించినట్టు, ప్రవేశించాడు ఇరవైనాలుగేళ్లుంటవచ్చు. చాలా పొడుగ్గా వున్నాడు. అతను వచ్చాక ఎవరూ మాట్లాడలేదు ముగ్గురూ కలిసి గది దాటి బయటకు చరచరా వెళ్లిపోయారు!

"ఒరేయ్! భోజనం చెయ్యకుండా ఎక్కడికిరా పోతున్నావ్?" అని కేక వేసింది వాట్సన్ తల్లి వెళ్లిపోతున్న ముగ్గ

## రావి కొండలరావు

రోనూ ఈ మాట ఏ వొక్కడికీ వినిపించి వుండదని గ్యారంటీగా చెప్పవచ్చు

నిజానికి షెర్లాక్ హోమ్స్ అసలుపేరు శాస్త్రి! ఇరవై ఏళ్ళకుర్రాడు బి ఏ దండయాత్రలో రెండేళ్లయి గడుపుతున్నాడు వాట్సన్ అసలు పేరు గోపాలరావు పాతికేళ్లకుర్రాడే ఉద్యోగ ప్రయత్నంలో వున్నాడు. పోతే మాజనూ, ఆ పెరీమాజన్ కాదు — వెంకటేశ్వర నే ఘనో యువకుడు 'లా'లో చేరబోతున్నాడు!

ఆ వూళ్లో వాళ్లు ముగ్గురూ స్నేహితులు ముగ్గురికీ ఒకటే అభిరుచి ఏదన్నా పుస్తకం చదివితే అది ఏ డిటెక్టివ్ నవలో అయి ఉంటుంది ఏ సినిమా అన్నా చూస్తే అది ఏ డిటెక్టివ్ ప్లాటో అయివుంటుంది మాట్లాడుకున్నా ఎంతసేపూ హత్యలూ, నేరాలూ, పరిశోధనలూ తప్ప ఇంకో ధోరణి వుండదు తెలుగుదేశంలో ఈనాడు విపరీతంగా అభివృద్ధి పొందుతున్న ఈ డిటెక్టివ్ సాహిత్యాన్ని చూసి, వాళ్లెంతో మెచ్చుకున్నారు! ఐతే మిగతా వాళ్లకూ ఈముగ్గురికీ ఓ తేడావుంది డిటెక్టివ్ పుస్తకాలను ప్రజలు బాగా ఆదరిస్తున్నమాట వాస్తవమే ఐనా—మిగతా వాళ్ళు ఆ పుస్తకాలు చదివి వూరుకుంటారు. వీళ్లు వూరుకోరు "ఆపుస్తకాలు చదివి పారెయ్యటంలో గొప్పలేదు అది చదివి జ్ఞానం సంపాయించి ఆచరణలో పెట్టాలి అప్పుడే మనం దాన్ని అర్థం చేసుకున్నట్టూ, చదివినదానికి ప్రయోజనం వున్నట్టూ" అంటారు వీళ్లు

డిటెక్టివ్ పుస్తకాలు విరివిగా చదవటం, అర్థం చేసుకోటం, ఏది జరిగినా దాన్ని డిటెక్టివ్ కోణంనుంచి పరిశీలించటం – ఇది శాస్త్రి, గోపాలరావూ, వెంకటేశ్వర్లూ నిత్యమూ సల్పుతున్న కృషి! కానన్ డాయిల్, సాన్‌లీ గార్డ్నరు - వీళ్ళ అభిమాన రచయితలు. వాళ్ల మీదా, వాళ్ళు సృష్టించిన పాత్రలమీదా వుండే అభిమానం కొద్దీ ఆ పాత్రల పేర్లే వాళ్లలో వాళ్లు పెట్టుకున్నారు.

*　　*　　*

మర్నాటి ఉదయంముగ్గురు స్నేహితులూ శాస్త్రి గదిలో తీవ్రంగా చర్చ సాగించటం మొదలెట్టారు. పోయిన రాత్రి ఆ ప్రక్క వీధిలో దొంగతనం జరిగింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు ఈ గదిలో కూచుని ముగ్గురూ ఆ విషయమై చర్చించారు. ఎంతకూ ఏ విషయమూ తేలలేదు

"కాస కాఫీ పోసుకొంస్తే ఆధారాలు దొరుకుతై" అన్నాడు మాజన్

ముగ్గురూ కాఫీహోటల్లో కాఫీ త్రాగుతూ చర్చ ప్రారంభించారు.

"దొంగతనం జరగటానికి కారణం ఏమిటి?"—

"ఎట్లా జరిగివుంటుంది?"—

"దొంగ ఎట్లా పారిపోయి వుంటాడు?"—

ఈ ప్రశ్నలకు ఏ ఒక్కరూ సమాధానం చెప్పలేదు కాస్సేపటికి హోటల్లోంచి ఓ నూతన వ్యక్తి బయటకు పోవటం గమనించారు. ఆవ్యక్తిది అపూర్వ కొంసట్టు ఆ మొహమే చెబుతున్నది చాలా గంభీరంగా వున్నాడు. చిన్న జుట్టు, పెద్ద మీసం! చేతిలో సిగరెట్టు అప్పుడే ముట్టించాడు. ముగ్గురూ అతన్ని గమనించి, పరిశీలించారు.

"ఇతనెవరో కొత్తవాడు. చూడటానికి దొంగలాగా వున్నాడు కదూ?" అన్నాడు వాట్సన్ నెమ్మదిగా.

"ష్... నేను కనిపెడతాను' నెమ్మదిగా అతని వెనకాలే బయల్దేరాడు హోమ్స్

"నిన్న రాత్రి జరిగిన దొంగతనంతో ఈ వ్యక్తికి సంబంధం వుంటుందని నానమ్మకం" అన్నాడు వాట్సన్.

"ష్" అని వారించాడు మాజన్.

మూడు నిముషాల్లోనే మొహం తేలవేసుకుని ప్రవేశించాడు హోమ్స్

"ఏంరా, శాస్.......సారీ - హోమ్స్?" అన్నాడు వాట్సన్.

"కనిపెట్టాను అతను నిన్ననే ఈ పక్క యింట్లోనే దిగాట్ట. కొత్తగా వచ్చిన హెల్తాఫీసరు."

ఇంకెవరూ మాటాడలేదు. సరాసరి గది చేరుకున్నారు......చర్చ మళ్ళీ ప్రారంభమైంది......

ఆసాయంత్రం నాలుగింటికి పోలీసులు దొంగను పట్టుకున్నారని తెలిశాక, ఆ చర్చ దానంతట అదే ఆగిపోయింది!

* * *

"ప్రొఫెసర్ మోరియార్టీని తన గదిలో హఠాత్తుగా చూసినప్పుడు షెర్లాక్ హోమ్స్‌కు ఎటువంటి భావాలు కలిగినయో చెప్పగలవా?" అని ప్రశ్న వేశాడు హోమ్స్ మాజన్‌ను

"అబ్బబ్బ... ప్రశ్నలతో చంపుతున్నావురా బాబూ!...అవతల కేసుగొడవ చూడక" అన్నాడు వాట్సన్.

"ఆ కేసు కంటె మరో బ్రహ్మాండమయిన కేసు కనిపించింది. మనతో చదువుకున్న సుశీలాదేవి మీకు గుర్తున్నదా?" అనడిగాడు మాజన్

"ఇంకెవరన్నా గుర్తుండకపోవచ్చునేమోగాని - సుశీలాదేవి తప్పక గుర్తుంటుంది ఏం జరిగింది?" అని ఆత్రుతగా ప్రశ్న వేశాడు హోమ్స్

మాజన్ కేసులోంచి సిగరెట్టు తీసి ముట్టించి, తాపీగా పొగ వదిలి—"నిన్న రాత్రి......" అని ఆగాడు.

"ఏమయింది? కొంపదీసి ఎవర్నన్నా హత్యచేసిందా?" అన్నాడు వాట్సన్ కొంప మునిగిపోయినట్టు.

"లేక ఎవరన్నా ఆమెను హత్యచేశారా? అన్నాడు హోమ్స్ వాట్సన్ వంక చూస్తూ

"అదన్నా కావొచ్చు సంగతి తేల్చరా" అని తొందరచేశాడు వాట్సన్

మాజన్ పలకలేదు. తను వొదులుతున్న సిగరెట్టు పొగ 'రింగ్స్'ను చూస్తూ ఆలోచనలో పడ్డాడు

"చెప్పరా" అన్నారిద్దరూ

"నిన్న రాత్రి..." అనిమళ్లీ ఆగాడుమాజన్.



"బజారుకి"

—చిత్రకారుడు: వై. అప్పారావు.

"ఏమిట్రా 'నిన్న రాత్రి' అని ఆగుతావేం? ఏం జరిగిందో చెప్పక నిన్న రాత్రి ఎవరితోనన్నా లేచిపోయిందా యేమిటి?" అన్నాడు వాట్సన్

"ఆ అమ్మాయి అటువంటిపని చేస్తుందని నేను అనుకోను ఆమె పెళ్లికి ప్రయత్నాలు జరుగుతున్నై" అన్నాడు పెర్రీ.

"ఐనప్పుడేం జరిగింది?"—

"నిన్న రాత్రి ఆమె సినిమానుంచి ఇంటికి చేరుకున్నది ఇంటికి రాగానే ఆమె మామూలుగా చేసే పని అద్దంలో తన్ను చూసుకోటం లైటు వేసి నిలువుటద్దంలో తనను చూసుకున్నది తన మెడలో వుండాల్సిన నెక్లెస్ కనిపించలేదు!"

"ఆశ్చర్యంగా వుందే!" అన్నాడు వాట్సన్

"అమితాశ్చర్యంగావుంది ఆమె మెళ్ళో వున్న నెక్లెస్ పోయినప్పుడు ఆమెకు వెంటనే తెలియక, ఇంటికొచ్చి అద్దంలో చూసుకున్నప్పుడు తెలియడమేమిటి?" అన్నాడు హోమ్స్ తన ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించి.

# ★ నేరపరిశోధన ★

"చిత్రంగావుంది. ఆమె వెతుక్కుందా?" అన్నాడు వాట్సన్.

"తీవ్రంగా ఇల్లంతా వెతికించట."

"చాలా బావుంది కథ చెప్పినట్టు ఎక్కడో సూది పారేసుకుని దీపం ఉన్న చోట వెతికొట్ట. ఎవడో. ఇంట్లో వెతికితే ఏం ప్రయోజనం?" అన్నాడు హోమ్స్.

"అదే. మనకు తెలిసినట్టు, ఆమెకు ఎట్లా తెలుస్తుంది? ఈ విషయం పరిశోధించాల్సిన విషయమే!" అన్నాడు మాజన్. ముగ్గురూ మూడు నిమిషాలపాటు మౌనం వహించారు.

"ఆమెను కలుసుకున్నావా?" అన్నాడు వాట్సన్.

షెర్రీ మాజన్ తల అడ్డుగా త్రిప్పాడు–

"కలుసుకోలేదు పొద్దున్నే మా పిసర్ ఈ సంగతి చెప్పింది. సుశీలా దేవిని కలుసుకుందా మనుకున్నాను. కాని వీల్లేదు."

"ఏం?"

"అదో కథ. చదువుకుంటున్న రోజుల్లో ఆమెను నేను ప్రేమించానని ఎవరో ఆమెతో చెప్పాట్ట. నామీద కోరాలూ మిరియాలూ నూరి ప్రిన్సిపాల్‌తో రిపోర్టు చేస్తానని హెచ్చరించిం నేను ప్రేమించినట్టు ఎవడు చెప్పాడో చెప్పమన్నాను. చెప్పలేదు, పైగా కళ్ళెర్ర జేసింది" మాజన్ సిగరెట్ పొగ వదులూ "ఇంతకూ నా జీవితంలో నేనామెను కనీసం రెండు నిమిషాల పాలన్నా ప్రేమించలేదు.. ఐతే ఆనాటి నుంచీ ఆమె నేను కనిపించగానే ఎర్రగా చూసుంది. లేనిపోని అభాండం నానెత్తిన రుద్దినందుకు నేను అట్లాగే చూస్తాను ఈ కారణం చేత ఆమె దగ్గిరికి పోవడం అసంభవం!"

"నేను వెళ్తాను" అని లేచాడు హోమ్స్.

"నేనూ వస్తా" అని లేచాడు వాట్సన్.

"నువ్వొద్దురా భాయ్......ఇక్కడే కూచో ఇద్దరు వెళ్ళకూడదు...ఆడపిల్లలతో వ్యవహారం!" హోమ్స్ చరచరా బయటకు పోయాడు!

ఎంతో అందంగా కనపడాల్సిన సుశీలా దేవి ఆరోజు చాలా నిరాడంబరంగా వున్నది. కుర్చీలో కూచుని ఏదో తీక్షణంగా ఆలోచించుకుంటున్న సమయంలో సిగరెట్టు పారేసి, హఠాత్తుగా ప్రవేశించాడు షెర్లాక్ హోమ్స్! అతనిరాకను సుశీలాదేవి గమనించలేదు. అతను చుట్టూ చూశాడు. ఇల్లంతా నిశ్శబ్దంగావున్నది· సుశీలాదేవి మొహం నీరసంగా వున్నట్టుంది. ఐనా, ఆమె మొహంలో సహజంగా వున్న సౌందర్యం మాత్రం హోమ్స్‌కు కనిపించనే కనిపించింది. ఒక్క క్షణం వొళ్ళు మరచి, ఆమె మొహంలోకి చూచి, చటుక్కున తనపని గుర్తొచ్చి సర్దుకుని, "గుడ్ మార్నింగ్ మిస్ సుశీలా!" అన్నాడు హోమ్స్.

"గుడ్ మార్నింగ్" అని తిరిగిచూసింది.

"ఏమిటి విశేషం?" అన్నది.

తనను చూడగానే ఆమె మొహంలో కొత్తకళ కనిపిస్తుందనుకున్న హోమ్స్ అప్రశ్నతో కళ కనిపించక నిరుత్సాహ పడ్డాడు.

"ఏంలేదు-నిన్న రాత్రి మీ నెక్లెస్ పోయిందని విన్నాను."

"సానుభూతి తెల్పటానికి వచ్చారా?"


చల్లనైన, తెల్లని

బ్రిల్‌క్రీమ్ BRYLCREEM


బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి

★ బ్రిల్‌క్రీమ్‌లోనున్న పరిశుభ్రమైన పేరున్న నూనెలు మీ కేశముల సహజ నల్లదనమును, తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును.

★ శుభ్రమైన, తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి. ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్యకరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందువలన పొదుపు చేకూరును. నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ పరచుకొండి.



ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును

ఎహా ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్

BRL. 2968 (Tel.)

"కాదండి." హోమ్స్ ఆగిపోయాడు. ఏం ప్రారంభించాలో తెలియలేదు

"చెప్పండి. ఆ మాకీ ఏమన్నా తెలిసిందా? అన్నది సుశీల ఆత్రంగా

"కాదు-ఆ మాకీ తియ్యాలని వచ్చాను"

సుశీలా దేవికి ఏమిటో అర్థం కాలేదు. అగమ్యంగా క్షణకాలం పాటు చూసి, "కూచోండి" అన్నది. హోమ్స్‌కు ఎక్కడలేని ధైర్యం వచ్చేసింది. సోఫాలో పోజ్ పెట్టి కూచున్నాడు - ఆమె యింకా అగమ్యంగానే చూస్తున్నది.

"విషయం చెబుతాను వినండి ఈ మధ్య మేము ఒక 'డిటెక్టివ్' ఉద్యమాన్ని లేవదీశాము అంటే ఏం లేదు- తెలివితేటలున్నవాళ్లు డిటెక్టివ్ పుస్తకాలు చదివి అర్థం చేసుకుని- విపరీతమైన పరిశోధనలు చేస్తూ ఫలం ఆశించకుండా ప్రజలకు ఇంతో అంతో సహాయం చేస్తూవుండటం- అంటే మా కెవ్వరూ జీతాలివ్వరు. ఎవరూ ఏమీ ఇవ్వక్కరలేదు ఇదీ ఒకవిధంగా ప్రజాసేవే అనుకోండి ప్రభుత్వానికి ఉపతాభక్తిగా తోడ్పడుతాము. నేరాలు జరిగినప్పుడు మేమూ శోధిస్తాము. ఇందులో కేవలం ప్రజోపకారమే తప్ప ..."

"సరేలెండి" అన్నది సుశీల.

"అంచేత మీ నెక్లెస్ పోయిందన్న వార్త విన్నాక - దాని విషయం ఏమన్నా ఆరాతీసి మీకు మేలు చేకూర్చగలమేమోననే సదుద్దేశంతో—"

"ఇదివరకు ఏమన్నా కేసులు పట్టుకున్నారా?"

"చాలా పట్టుకున్నామండి అసలు ఎవరన్నా సరే, పగ గొట్టుకుని మాదగ్గిరికి వస్తారు. వీలయినంతవరకూ మేము కృషి చేస్తాము పెద్దపెద్ద మర్డర్ కేసులు శోధించక పోయినా దొంగతనాలు మొదలయినవి చాలామట్టుకు కనుక్కున్నాము"

"మీరొచ్చినందుకు చాలా థాంక్స్ ఐతే నన్నిప్పుడేం చెయ్యమంటారు?" అన్నది సుశీలాదేవి.

"మీరు చెయ్యవలసిందేమీ లేదు విసుక్కోకుండా నా ప్రశ్నలకు మీరు కరెక్టుగా సమాధానాలు యిస్తే చాలు"

"సరే, అడగండి"

హోమ్స్ కుర్చీలో సర్దుకుని కూచున్నాడు. ఇల్లంతా పరికించాడు గొంతు సర్దుకున్నాడు—

"నిన్న మీరు సినిమాకు వెళ్లారు కదూ?" అన్నాడు.

"అవును. మొదటి ఆటకు వెళ్లాను"

"వెళ్లినప్పుడు నెక్లేస్ తగిలించుకున్నారా?"

"అవును"

"అంటే వెళ్లిపోయేముందు సరిగ్గా తగిలించుకున్నారా-అంతకు పూర్వం నుంచే మీ మెడలో..."

"లేదు ఆ వేళకే తగిలించుకున్నాను"

"మీరు సినిమాకు ఒంటరిగానే వెళ్లారా?"

"అవును"

హోమ్స్ క్షణకాలం ఆలోచించాడు.

"మీరు నెక్లేస్ పెట్టుకుంటున్నప్పుడు ఎవరన్నా చూశారా?" అనడిగాడు.

"అంటే?"

"అంటే-మిమ్మల్ని ఎవరన్నా గమనించారా అని"

"నేను సినిమాకు వెళ్ళాలనుకున్నప్పుడు ఇంట్లో మాఅమ్మకు చెప్పాను చెప్పి గుమ్మంలోకొచ్చి బయల్దేరబోతూవుంటే నెక్లెస్ గుర్తొచ్చి గదిలోకి వెళ్ళాను"

"అప్పుడు గదిలో ఎవరన్నా ఉన్నారా?" అన్నాడు హోమ్స్ టపీమని.

"ఎవరూ లేరు"

"సరే. పూర్తిగా ఏం జరిగిందో చెప్పండి!"

"నేను గదిలోకి వెళ్ళి కేస్‌లోంచి నెక్లేస్ తీసి మెడలో తగిలించుకుని బయటకు వెళ్ళాను అంతకు పూర్వమే మా నౌకరు రిక్షా తెచ్చి బయటవుంచాడు ఎక్కాను నేను వెళ్ళేసరికి ఆట మొదలయింది. ఆదరాబాదరాగా టిక్కెట్టుకొని, లోపలకు జొరబడ్డాను చీకటిగానే వుంది. ఏదో సీటులో కూచున్నాను మెడలో చూసుకున్నాను నెక్లెస్ వుంది. ఇంటర్వెల్‌లో కూడా నెక్లేస్ వున్నది. ఆతర్వాత మళ్లీ నేను దాన్ని గురించి పట్టించుకోలేదు. రిక్షాలో కూచుని ఇంటికొచ్చాను. గదిలో లైటు వేసి అద్దంలో చూసుకున్నాను. అంతే— నెక్లెస్ మాయమయి పోవటం గమనించాను. మాఅన్నయ్యతో చెప్పాను. వాడు పోలీసుకు వెంటనే రిపోర్టు యిచ్చాడు. నౌకర్లను థియేటరుకు వెళ్లమన్నాను. వాళ్లకు ఏమీ తెలీక ఇంటికొచ్చారు"

"చూడండి - ఆదరా బాదరాగా మీరు టిక్కెట్టు కొంటున్నప్పుడు బుకింగ్ దగ్గర ఇంకెవరన్నా ఉన్నారా?"

"గమనించలేదు కాని ఎవరో ఉన్నట్టున్నారు"

"మీరు లోపలకు వెళ్ళి కూచున్నాక ఎవరన్నా వచ్చారా?"

"లేదు"

"మీ చుట్టుపక్కల మనుషులెవరన్నా కూచుని వున్నారా?"

ఆమె చెప్పలేదు.

"చెప్పండి - ఫరవాలేదు"

"ఇతరు లెవరూ లేరు" అన్నది.

"అంటే మీవాళ్లే వున్నారన్నమాట!"

"అవును."


# END GREY HAIR

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0; 3 సీసాలు రు. 12-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/ పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/ లు 3 సీసాలు రు 18/- లు.

Guarantee Supplied on Special request.

GENERAL LABORATORIES,

(P. W) P.O. Rajdhanwar (H. Bhag).

స్థాపితము: 1920 సం॥రం.

సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరా లకు చికిత్సా నిపుణులు.

కేటలాగు, సలహా ఉచితము.

రెడ్డి & కో, (రిజిష్టర్డు)

గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా (వయా) రేలంగి.

## కలవరపడు స్త్రీలకు



"కుమారి" (మాత్రలు) చదువకండి మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం

వెల (సాదా) రు. 4/-

(స్పెషల్) 5/-

(ఎక్స్ట్రా స్పెషల్) 8/-

పోస్టేజి ప్యాకింగ్ ప్రత్యేకం

Mrs. P. Devee, F.D S. (AP) Calcutta-40.

సాక్షిసు: Indo Medical supplies

No 3 Paullappan st. Seven wells Madras - 1.

## నారసింహ లేహ్యము




బంగారుతో చేరినది మేహము నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20తు. డబ్బీ రు. 3-4-0 పోస్టేజి ఆ 1-1-0

ఏ. వి. ఎ అండ్ కో. (ఆయుర్వేద సమాజం)

పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా

# ★ నేరపరిశోధన ★

"అంటే ఎవరో - ఎంతమందో వివరంగా చెప్పండి!"

"ఒక్కరే"

"మొగా - ఆడా?"

సుశీల సంశయించి, ఒక్క నిముషం ఆగి - "మీకు నిజం చెప్పాలని చెబుతున్నాను. మా అన్నయ్య స్నేహితుడు అక్కడ వెయిట్ చేస్తున్నాడు!"

హోమ్స్ కళ్ళు రెండూ తేలిపోయినై. మాట సంభించింది గుండె దడ దడ కొట్టుకున్నది. రెండు మూడు క్షణాలకు తెప్పరిల్లాడు!

హోమ్స్‌కు తను వచ్చినపని గుర్తొచ్చింది. సర్దుకున్నాడు -

"అతడు మంచివాడేనా?" అన్నాడు.

"చాలా మంచివాడు" అన్నది.

'అదృష్టవంతుడు' అనుకున్నాడు హోమ్స్ మనసులో.

"మీ నెక్లెస్ గురించి అతను ఏమన్నా మాట్లాడాడా?"

"ఏం లేదు."

"క్షమించండి - అతను...ఆట జరుగుతున్నపుడు..... మీ మెడమీద చెయ్యి వెయ్యటం...?"

సుశీల చురచుర చూసింది. ఆ కళ్లల్లో నే శక్తి వుంటె హోమ్స్ భగ్గునమండి పూరుకుపోయేవాడు!

"అనవసరం" అన్నది కటువుగా.

"మీరు ఏమీ అనుకోకుండా చెప్పండి!"

మళ్ళీ మొహం చిట్లించి చూసింది - "ఐతే?" అన్నది.

హోమ్స్ గభాలున లేచాడు. చప్పట్లు చరుస్తూ అరిచాడు -

"సందేహం లేదు. ఆ నెక్లెస్ అతడే కొట్టేశాడు!"

"నాన్సెన్స్" అన్నది సుశీల లేస్తూ.

"అవును" అన్నాడు రెట్టిస్తూ హోమ్స్.

"ఇదా మీ తీర్పు!...గెటవుట్ - ఫస్టు గెటవుట్..." అన్నది కోపంగా.

హోమ్స్‌కు మాట రావటం లేదు - లేచాడు!

"వెళ్ళండి మిస్టర్... మీకూ మీ డిటెక్టివ్ సంస్థకూ నమస్కారం గెటవే!" అని అరిచింది.

ఒక్క అంగలో బయటపడిన హోమ్స్‌కు, ఇంటికొచ్చి వాట్సన్ మాజన్‌లముందు పడే వరకూ వంటి మీద స్పృహ రాలేదు!

* * *

ఆ సాయంత్రం సుమారు ఆరుగంటల ప్రాంతాన ముగ్గురు పరిశోధకులూ వాట్సన్ గదిలో కూచున్నారు. ఎవరినోటా మాట లేదు అంతా అగమ్యంగా కనిపిస్తున్నది హోమ్స్ చాలా చిరాగ్గావున్నాడు అతను సుశీలాదేవి మీద చాలా కోపంగావున్నాడు. ఆమె తనను 'ఇన్‌సల్టు' చేసింది. 'గెటవుట్' అన్నది తను ఎంత నీచంగా కనిపించాడు ఆమెకు! హోమ్స్ సుశీలాదేవిపై మండిపడ్డాడు!

మధ్యాహ్నం హోమ్స్ చేసిన పరిశోధన ఒకటున్నది ఏమిటంటే సుశీల అన్నయ్య స్నేహితుడు ఎవడో, వాడి సంగతేమిటో కనుక్కున్నాడు. అతని పేరు రాజారావు మనిషి అనాకారి కాదు; అందగాడూ కాదు రాజారావు సంగతి తనకు తెలుసును కాని — వాడు సుశీల స్నేహితుడని తెలియదు. వాడికి తెలివితేటలు కూడా విపరీతంగా లేవు. అటువంటి వ్యక్తితో సుశీల సినిమాకెందుకు వెళ్లిందో ఎవరికీ అర్థం కాలేదు! ఇంకా ఆరాలు తియ్యగా తేలిన విషయం మరొకటివుంది. రాజారావు ఆమె చెప్పుకున్నట్టు 'చాలా మంచివాడు—' ఏమీ కాదు! పైగా చెడు లక్షణాలూ వున్నయ్. రహస్యంగా రాత్రులు గడపటం, తస్కరించడం కూడా చేసినట్టు తెలుస్తున్నది. తండ్రికి చెప్పకుండా ఓసారి యింట్లోనుంచి ఆరువందల రూపాయలు తస్కరించి ఎక్కడికో పారిపోవటం, తనయింట్లో వుంటున్న ఒక చుట్టంగారి పర్సు దొంగిలించటం - ఇత్యాదికార్యాలు ఋజువైనయి అటువంటి రాజారావు సుశీల నెక్లెస్‌ను దొంగిలించకుండా వుండడు! పైగా నాలుగురోజుల క్రిందట అతను తన స్నేహితునితో సుశీల 'నెక్లెస్' గురించి ముచ్చటించినటు వాట్సన్ చెబుతున్నాడు!

చూడగా సుశీల స్నేహితుడు దొంగకాడని దబాయిస్తున్నది. అమాయకురాలు! ఈ వెధవ నుంచే తను ఆమెచేత చీవాట్లు తిన్నాడు!- 'గెటవుట్' అనిపించుకున్నాడు. ఆ మాట గుర్తొస్తున్నకొద్దీ హోమ్స్ మండిపోతున్నాడు! రాజారావుగాడిని ఎట్లాగన్నా ఖైదులో వేయించాలి! ఛటాలున లేచాడు హోమ్స్!

"నేను పోలీస్ స్టేషనుకు వెళ్తాను" అని చరచరా బయటకు పోయాడు

* * *

అన్నీ విని, ఇన్స్‌పెక్టరు "థాంక్స్" అన్నాడు హోమ్స్‌తో.

"ఏమీ సందేహం లేదు. రాజారావు ప్రవర్తన అటువంటిది!" అని మళ్ళీ రెట్టించాడు హోమ్స్.

"ఔను - చెప్పారుగా" ఇన్స్‌పెక్టర్ 'ఫఫ్'మని పొగ వొదిలి, "నిన్న రాత్రినుంచీ కనిపెడుతూనే వున్నాము. సుశీలాదేవిని నేనుకూడా అతని విషయం ప్రశ్నించాను ఆమె ఏమాత్రం, అతని ప్రవర్తనగురించి చెడుగా చెప్పలేదు. నా అనుమానం నాకూ వుంది ఐనా, మిగిలిన విషయాలన్నీ కూడా పరిశోధిస్తున్నాము. సరే! నిజంగా మీరు చేసిన సహాయం మరువలేము రాజారావును కలుసుకుని, వీలయితే అరెస్టు చేస్తాను" అని లేచాడు. హోమ్స్ ముఖం పువ్వల్లే వికసించింది. వెనకాలే బయల్దేరాడు!

ఇద్దరూ బయటకొచ్చారు. ఎదురుగా హెడ్ కానిస్టేబుల్, ఒక రిక్షావాడిని లాక్కొస్తూ వుండటం గమనించి, ఆగాడు. కానిస్టేబుల్ సాల్యూట్ చేసి—"వీడేసార్ నెక్లెస్ దొంగ!" అన్నాడు.

"నాన్సెన్స్—వాడిని వదిలేయ్!" అని ముందుకు అడుగువెయ్యబోయాడు ఇన్స్‌పెక్టరు.

"అవునుసార్. వీడిల్లు సోదా చేశాం. నెక్లెస్ దొరికింది! ఇదిగో!" తళతళ మెరుస్తున్న నెక్లెస్‌ను చూపించాడు హోమ్స్‌కు కాళ్ళు స్వాధీనం తప్పినై నేలమీద కూలబడాల్సినంతపని జరిగింది! నోంట్లో వేడిగా ఆవిరిలాగా ఏదో ప్రవహించింది నెక్లెస్ కేసి కళ్ళప్పగించి వుండిపోయాడు!

"లోపలకు తీసుకురా" అన్నాడు ఇన్స్‌పెక్టరు. అందరూ లోపలకు ప్రవేశించారు

"నిన్న రాత్రి నువ్వే కట్టావా యేమిట్రా రిక్షా ఆమెకు?" అన్నాడు ఇన్స్‌పెక్టరు.

"లేదండి!"

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్ మదరాసు-17

"మరి ?"

"ఆరిక్షా వెనకాలే, నారిక్షా తొక్కుతూ వెళ్ళానండి"

"వస్తున్నప్పుడా - వెళ్తున్నప్పుడా?"

"వస్తునప్పుడేనండి!"

"నెక్లెస్ దొంగతనం చేశావా?"

"...చేశాను సార్.!"

"లాకప్‌లో పెట్టు వీడిని."

హెడ్ కానిస్టేబుల్ వాడిని తీసుకు పోయాడు ... టేబిల్ మీద మెరుస్తున్న నెక్లెస్ వేపు చూస్తూ కూచున్నాడు హోమ్స్.

రెండు నిమిషాలపాటు ఇన్‌స్పెక్టరు హోమ్స్ మొహంలోకి చూసి - "బ్రదర్!" అని సంబోధించాడు.

"నేనా ?"

"ఆఁ...ఏమిటి సంగతి—రాజారావుకూ నీకూ విరోధమా ?"

"లేదు సార్ !"

"మరి, అతనే దొంగని - నెక్లెస్ చూశానని - కనుక్కున్నానన్నావ్—"

హోమ్స్ మాట్లాడలేదు.

"మిస్టర్ - జాగ్రత్త. ఒకరిమీద నేరం ఆరోపించటం ఎంత నేరమో నీకు తెలుసా? ...చాలా చిక్కుల్లో పడతావ్ ఇదంతా తమాషా కాదు - ఆటకాదు - పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకు...ఫస్టు టయిమ్‌అనీ, వదిలి పెడుతున్నాను మీకూ మీకు విరోధాలుంటే-ఇట్లా నేరం రుద్దాలని చూస్తావా?. వెళ్లు!..."

*   *   *

బాగా చీకటి పడింది ఏడుగంటలయి వుంటుంది. 'షెరాక్ హోమ్స్' అని పేరు పెట్టుకున్న 'శాస్త్రి' అనే ఇరవై ఐదేళ్ల కుర్రాడు తన యింటి గుమ్మంలో ప్రవేశించాడు తలంతా రేగిపోయింది. కళ్లు ఎరుపెక్కినై శరీరంలో ఏ నరమూ స్వాధీనంలో లేదు......

సుశీలాదేవి గద్దింపూ — ఇన్‌స్పెక్టర్ వార్నింగూ అతని తలలో ప్రవేశించి దొలుస్తున్నయ్...

గది తలుపు తోసి లోపలకు ప్రవేశించి, లైటు వేశాడు. టేబిలు మీద ఏదో వుత్తరం కనిపించింది. ఆత్రంగా తీసిచూశాడు

"డియర్ శాస్త్రి,

అంతా గందరగోళమైపోయింది. ఒకదానికొకటి జరిగింది. సుశీలాదేవిని నువ్వు ఇంటర్వ్యూ చెయ్యటం, ఆమె అన్నయ్య స్నేహితుడే నేరస్తుడని ఆమెతో అనటం - ఈ విషయాలన్నీ - ఆమె రాజారావుతో చెప్పిందట! రాజారావు తోకత్రొక్కిన త్రాచుపాములాగ మా యిద్దరి దగ్గరికీ వచ్చి 'దీర్ఘమయిన వార్నింగ్' ఇచ్చాడు. నీకోసం వెయ్యికళ్లతో నిరీక్షిస్తున్నాడు! అతను ప్రయోగించిన పదాల్లో మచ్చుకు చెబుతాము విను— "సున్నంలోకి బొమికె మిగలకుండా వళ్లు నలగగొట్టిస్తాను, నా సంగతి తెలీదేమో!" అన్నాడు. మా ప్రాణాలు పైనే పోయినయ్. మన ఉద్యమం కొంపముంచింది. 'డిటెక్టివ్' అంటే మాటలు కాదు! వాళ్ల పేర్లు పెట్టుకుని వాళ్ళ పరువులు పూర్తిగా తీసేస్తున్నాము. అవును- పులిని చూసి నక్క వాత వేసుకుంటే ఏమవుతుంది? (ఈ మాటలుకూడా రాజారావే అన్నాడు) ఆ పేరూవద్దు - ఆ వ్యవహారమూ వద్దు. ఈ సంగతి పాక్కిందంటే వూళ్ళో నలుగురూ నోట్లో ఎంతయినా గడ్డి పెట్టక మానరు. మన పేరెంట్సుకు గూడా తెలిసినట్టుంది. అదంతా ఎందుకు? మేము మట్టుకు ఈ ఉద్యమానికి స్వస్తిచెబుతున్నాము.

నీ శ్రేయోభిలాషులు

గోపాలరావు, వెంకటేశ్వర్లు"

★




ఆంధ్రఏజెంట్లు: మెసర్సు పి ఆర్ ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.